

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 10 | జూన్ | 2023 | పేజీలు : 6


## సుపరిపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**భువనగిరి, జూన్ 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తెలిపారు. శుక్రవారం నాడు అధికారులతో సుపరిపాలన దినోత్సవం ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాధించిన తరువాత ఏర్పడిన కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల ఏర్పాటు ద్వారా ప్రజల ముంగిట్లోకి పరిపాలన రావడమే గాక సులభతరంగా పర్యవేక్షిస్తున్న విషయాలను తెలియచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వర చారి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అన్ని కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు

- ఆకలి చావులు, ఆత్మహత్యలులేని రాష్ట్రం మనదే
- గొర్రెల పెంపకంతో గొల్లకురుమలు ఆర్థికంగా బలోపేతం
- ప్రతి పక్షాలు అర్థంలేని ఆరోపణలతో కుల వృత్తులను కించ పరుస్తున్నారు
- దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా విమర్శలకు దిగుతున్న నేతలు
- చివరి లబ్ధిదారుడి వరకు పుర్తిస్థాయిలో గొర్రెలను అందజేస్తాం
- రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి గుంటకండ్ల



**సూర్యాపేట జూన్ 09 మనం ప్రతినిధిః** రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకు ప్రభుత్వం ప్రోత్సహాకాలు కల్పిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధ్యక్షత వహించిన రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పొట్టేలు మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను గొర్ల కాపరులు పెంచగలితే ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహాకాలను చూసి ఓర్వలేక గొర్లు, బర్రెలు అంటు వక్ర బాష్యాలు చెబుతున్నారని విమర్శించారు. కుల వృత్తులు చేసుకుంటమంటు ముందుకు వచ్చే వారికి చేయుతనివ్వడం ప్రభుత్వ ధర్మమని, అధికారంలో ఉండగా ఆ ధర్మాన్ని విస్మరించి ఆధర్మంగా గత ప్రభుత్వాలు పాలించినందునే తెలంగాణలో ఆకలి చావులు, ఆత్మహత్యలను సంభవించాయని మండిపడ్డారు. అటువంటి సంక్షోభం నుండి తెలంగాణాను గట్టెక్కించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సంక్షేమం గురించి ఏనాడు పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా విమర్శలకు దిగుతున్నారన్నారు. అర్థం తెలియని వారే అడ్డదిడ్డంగా మాట్లాడి కుల వృత్తులను కించ పరుస్తారని, గొర్రెల పెంపకం మున్ముందు రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు.గొర్రెల పంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వేసులు బాటు ఉందని, అందులో మొదటిది తోళ్ల పరిశ్రమ, మరోకటి మాంసాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు వీలుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. చివరి లబ్ధిదారుడివరకు గొర్రెల పంపిణి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని తిరుగు ప్రయాణం చేస్తున్న సమయంలో దాసాయిగుడెం చెరువు వద్ద మత్స్యకారులు చేపలు పడుతుండటం..

2లో...

## వైభవంగా శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**హుజూర్‌నగర్,జూన్9,మనంన్యూస్ః** పట్టణంలోని మఠంపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ గోదాపద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం వేధపండితుల ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల చప్పుళ్ళతో, అశేషభక్త నడుమ వెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పద్మావతి గోదా వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి, పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణమహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి కళ్యాణమహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పశ్యనారాయణరెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, ప్రధానార్చకులు శ్రీరంగం సతీష్‌కుమారచార్యులు, పవన్‌కుమార చార్యులు, దామోదరచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు కేసీఆర్ తోనే సాధ్యం

**గత ప్రభుత్వంలో బిందెడు నీళ్ల కోసం ఆడబిడ్డ కిలోమీటర్ల దూరం నడిచేది**
**మన ప్రభుత్వంలో మిషన్ భగీరథ తో నీళ్ల కష్టాలు తీరాయ్**
**తెలంగాణలోనే రైతులకు ఉచిత కరెంట్**
**మోడీ, అమిత్ షా గుజరాత్ లో ఉచిత కరెంటు ఎందుకు ఇస్తాలేవ్**
**సంక్షేమ దినోత్సవ వేడుకల్లో కూసుకుంట్ల వ్యాఖ్యలు**



**మునుగోడు, జూన్ 9 (మనం న్యూస్)ః** తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యం అవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్యాంధ్రలో ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు లేవని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు మొదలు పెట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో బిందెడు నీళ్ల కోసం ఆడబిడ్డ కిలోమీటర్ల దూరం నడిచి ఇబ్బందులు పడేది అన్నారు. నేడు మన తెలంగాణలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేసి ఆడబిడ్డ కష్టాలను తీర్చిన ఘనత మన కేసీఆర్ అని అన్నారు.బీజేపీ పాలిత ప్రాంతాల్లో పెన్షన్ 600 రూపాయలు మాత్రమే ఉందని మన తెలంగాణ రాష్ట్రములో 2016 రూపాయలు ఇస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చే ఏకైక ప్రభుత్వం మనది. మోడీ, అమిత్ షా గుజరాత్ లో రైతులకు ఎందుకు ఉచిత కరెంటు ఇస్తాలేవని ప్రశ్నించారు. గుంట భూమి ఉన్న రైతు చనిపోతే కూడా రైతు బీమా ద్వారా వారికి 5 లక్షల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ఒక్కటేనన్నారు. కల్యాణ లక్ష్మి, శాది ముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడపిల్లలకు పెళ్లి ఖర్చులకు సొంత అన్న లాగా కేసిఆర్ నిలబడి 10116/- రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ ఫండ్ అంటే ఏమిటో ప్రజలకు తెలవదని నేడు మన తెలంగాణ రాష్ట్రంలోనీ మునుగోడు నియోజకవర్గం లో 4 వేల మందికి సీఎంఆర్ ఫండ్ చెక్కులు అందజేశామన్నారు. అనంతరం ఎస్సీ, బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు.

# అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తున్న సీఎం కేసీఆర్

## – ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి




**భువనగిరి, జూన్ 9 (మనం న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి మేధోమధనం చేసి వివిధ రంగాల అభివృద్ధితో సంపద సృష్టిస్తూ సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా నడిపిస్తున్నారని, అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి స్థానిక ఎకె ప్యాలెస్ లో సంక్షేమ సంబూరాల కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వుండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి గత తొమ్మిదేళ్లుగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు ఉత్సవాలు చేసుకుంటున్నామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చెరువులు ధ్వంసం అయ్యాయని, ఇప్పుడు బాగు చేసుకున్నామని. చెరువులన్నీ నీటి తాంబాలాలుగా మారాయని, మిషన్ కాకతీయ చేపట్టి చెరువుల పూడికతీత ద్వారా ఇంత ఎండాకాలంలో కూడా నీళ్లు ఉంటున్నాయని అన్నారు. మిషన్ భగీరథ చేపట్టి త్రాగునీటి కష్టాలను తొలగించారని, ఇంటింటికి పైపులైనుల ఏర్పాటుతో తాగునీరు అందించి ఫ్లోరోసిస్ బారి నుండి రక్షించారని, ఇది సాధారణ విషయం కాదని అన్నారు. అలాగే రైతుల కష్టాలు తీర్చారని, ఒకప్పుడు రైతుకు అప్పు కోసం మాత్రమే బ్యాంక్ ఖాతా వుండేదని, కానీ ఇప్పుడు రైతుబంధు, పెట్టుబడి సహాయం, ధాన్యం కొనుగోళ్ళు కోసం సరాసరి రైతు ఖాతాలోనికే డబ్బులు జమ అవుతున్నాయని, ప్రభుత్వమే ఉచిత కరెంటు, సాగునీరు, పెట్టుబడి సహాయం ఇచ్చి, రైతుబంధు ఇచ్చి ధాన్యం పండిన తరువాత కొనుగోలు చేస్తున్నదని, రైతు బాగు కోసం ముఖ్యమంత్రి గొప్ప ఆలోచనలు చేసి అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని అన్నారు. భువనగిరి నియోజక వర్గంలో ఇప్పటి వరకు 8100 మందికి కళ్యాణలక్ష్మి అందించినట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలను తీర్చిదిద్దారని, ప్రతి గ్రామ పంచాయితీకి ట్రాక్టర్, ట్రాలీల ఏర్పాటుతో గ్రామ పంచాయితీల అవసరాలను తీర్చారని, హరితహారం చేపట్టి పచ్చదనం పెంచారని, ఇంటింటా సేకరించిన తడిచెత్త పొడిచెత్త ద్వారా కంపోస్టు షెడ్స్ ఏర్పాటుతో గ్రామ పంచాయితీలకు ఆదాయాన్ని కల్పించారని, వైకుంతధామాలు ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించారని తెలిపారు. జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాల గురించి మాట్లాడితే సమయం సరిపోదని, మనిషి పుట్టినప్పటి నుండి మహా ప్రస్థానం చేరే వరకు ఏదో విధంగా సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాపతినిథులు, అధికారులు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎం. అభయ్ స్కీమ్, దళితబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, చేనేత వృత్తుల వారికి, లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ ,కుల వృత్తుల వారికి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, ఎంపిపిలు నరాల నిర్మల, ప్రభాకర్ గౌడ్, ప్రణీత పింగళ్ రెడ్డి, జడ్పిటిసిలు బీరు మల్లయ్య, పుష్పలత, ప్రభాకర్రెడ్డి, వాకిటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... విరిగిపడ్డ ట్రాన్స్ఫార్మర్లు

## ఈ స్థలంలో మూడు రోజుల క్రితమే ఘటన



**మునుగోడు, జూన్ 09 (మనం న్యూస్) :**
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విరిగిపడ్డ ట్రాన్స్ఫార్మర్లు లతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నా సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మండల పరిధిలోని రావిగూడెం గ్రామపంచాయతీ సమీపంలోని కార్మిక నగర్ లో మూడు రోజుల వ్యవధిలో ఈ స్థలంలోనే రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మునుగోడు – నార్కెట్ పల్లి రోడ్డులో కార్మిక నగర్ వద్ద బుధవారం విద్యుత్ తీగలకు పత్తి లారీ తగిలి దగ్ధమవగా నిన్న అదే ప్రదేశంలో మరో పత్తి గింజల లోడు తో వెళ్తున్నా లారీ విద్యుత్ తీగలకు తగలడంతో ఐదు స్తంభాలు విరగడంతో పాటు రెండు ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయి. తీగలు తెగబడిన సమయంలో విద్యుత్ ట్రిప్ కావడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. లేనియెడల ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం జరిగి ఉండేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు– నార్కెట్ పల్లి రోడ్డులో తక్కువ ఎత్తులో గల విద్యుత్ వైర్లను మార్చాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం గమనార్హం. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ విద్యుత్ అధికారులు తక్కువ ఎత్తులో గల వైర్లను మార్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగల ఎత్తు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**మునుగోడు జూన్ 09 (మనం న్యూస్) :** మాజీ పార్లమెంట్ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఆరవ వర్ధంతి వేడుకలు మునుగోడు మండల కేంద్రం అంబెడ్కర్ చౌరస్తాలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పోలగోని సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు గాని రోడ్లు గాని,విద్య, వైద్యం, ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ పాలన చేసింది కానీ ఇప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పథకాల పేరుమీద రాష్ట్రాన్ని రావణా కాష్టంలా మారుస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు ముచ్చపోతుల నరసింహ, ఎంపీటీసీ బీమనపల్లి సైదులు, మేక ప్రదీప్ రెడ్డి, యాసరాని దినేష్,కందుల సూర్య ప్రకాష్ గౌడ్, కాటం వెంకన్న గౌడ్,బోయపల్లి శ్రీను,జాల చందు, నక్క వెంకన్న దండు లింగస్వామి, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ




**భువనగిరి, జూన్ 9 (మనం న్యూస్):** ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో శుక్రవారం 15 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ లావణ్య మాట్లాడుతూ పేద మరియు మధ్య తరగతి మహిళలకు ఉపాధి కల్పించడం కోసం తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. స్త్రీ మరియు పిల్లల అభ్యున్నతి కోసం తమ క్లబ్ కృషి చేస్తూ ఉంటుందని దానిలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని భువనగిరి పట్టణం నందు నిర్వహించామని సెక్రటరీ జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయశ్రీ, డాక్టర్ చావా అశ్లేష , మరియు సి డబ్ల్యూ సి చైర్మన్ బండారు జయశ్రీ, కల్పన, సునీత, వెంకమ్మ మరియు చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తమ చావ ఫౌండేషన్ ద్వారా తమ కూడా రెండు కుట్టుమిషన్లు తమ ఆసుపత్రిలో పనిచేయు సిబ్బంది కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ చావా అశ్లేష తెలియపరిచారు. క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి పేద మరియు మధ్యతరగతి మహిళలకు ఇలాగే సహాయ సహకారాలు అందించాలని అందుకొరకు తమ ఫౌండేషన్ ద్వారా కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

# ఫుట్బాల్ రాష్ట్రస్థాయి విజేతలకు అభినందనలు



**నల్గొండ, జూలై 9 (మనం న్యూస్):** మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బొమ్మపాల గిరిబాబు ఆధ్వర్యంలో క్రికెట్, హాకీ, వాలీబాల్, అథ్లెటిక్, ఖో–ఖో క్రీడాకారులు ఫుట్బాల్ రాష్ట్రస్థాయి విజేతలైన బాలికలకు ప్రత్యేకమైన అభినందన లు₹ తెలిపారు. ఈ కార్యక్రమంలో ₹ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, డివైస్ఓ మక్బూల్ అహ్మద్₹ మరియు వివిధ క్రీడల కోచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ బాలికలు ఎంతో క్రమశిక్షణ, పట్టుదల, అద్భుతమైన ఆటతో రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం మన నల్గొండ జిల్లాకే గర్వకారణం అని తెలిపారు. డివైస్ఓ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సీఎం కప్ ట్రోఫీలో రన్నర్స్ గా నిలవడం, మంచిర్యాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాలికల ఫుట్బాల్ పోటీల్లో ఎంతో కష్టపతరమైన విజయాన్ని సాధించి విజేతలుగా నిలిచారని అందుకు కృషి చేసిన ఫుట్బాల్ కోచ్ మద్ది కరుణాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం సభ్యులు షరీఫ్, ప్రణీత్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ముచ్చపోతుల నియామకం



**మునుగోడు, జూన్ 09 (మనం న్యూస్):**
టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చెల్లమల్ల కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మునుగోడు పట్టణానికి చెందిన ముచ్చపోతుల నరసింహను నియామకం చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు సురిగి నరసింహ నియామక పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా ముచ్చపోతుల నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# హామీలు అమలు చేసి ఉత్సవాలు జరుపుకోండి



**తిరుమల గిరి జూన్ 09 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ఉత్సవాలను జరుపుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరు సోమన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానిక శాసనసభ్యుడు గాదరికిషోర్ ఇక్కడి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేసి నియోజకవర్గంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డీగ్రీ, జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోగా, బస్ డిపో ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్ రూం, దళితులకు 3 ఎకరాల భూమి, రైతులకు రుణమాఫి చేశారని ఎద్దేవా చేశారు. తిరుమలగిరిలో జరిగిన అభివృద్ధిపై చర్చకు పిలిస్తే తాను ఎప్పుడైన సిద్ధమేనని సవాలు విసిరారు. ఈ మండలంలో దళితబంధు సొమ్మును లూటి చేశారని, దానికి కారణమైన నాయకులు, అధికారులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే వారిపై దాడి చేయడం హేయమైన చర్యని, ఇదేమని అడిగితే కోడుకులంటు ఎమ్మెల్యే అనటం అహంకారానికి నిదర్శనమని, మాదిగలకు వెంటనే గాదరి క్షమాపణ చెప్పాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తిరుమలగిరిలో ప్రజలకు పన్నుల బారమే తప్ప ఓరిగిందేమిలేదన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానికులు, స్థానికేతరుల మద్యనే పోటీ అన్నారు. రైతు వేదికలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా నిలిచాయే తప్ప రైతులకు ఉపయోగపడలేదన్నారు. నామినేషన్ పత్రాలతో వచ్చిన గాదరికిషోర్‌కు వందల కోట్లు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎసెస్సీ జిల్లా అధ్యక్షుడు దున్నపోతు చంద్రశేఖర్, పరమేష్, అక్బర్, దీలిప్, యాకన్న తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో ఎగిరేది వైఎస్‌ఆర్‌టిపి జెండానేః పిట్టా

**సూర్యాపేట టౌన్ జూన్ 09 మనం న్యూస్:**




వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఉన్నాలేకున్నా రాష్ట్రంలో ఎగిరేది వైఎస్సార్‌టిపి జెండానే అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిట్టా రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహసంగా చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను ఎవరి స్వప్రయోజనాల కొరకు నిర్వహిస్తున్నారో తెలియకుండాపోయిందని, ఇచ్చిన హామీలు ఏం నేరవేర్చారని చెప్పి ఉత్సవాలు జరుపుకుంటున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. డబుల్ బెడ్ రూం, రైతు రుణామాఫి, ఫీజు రీయింబర్స్ మెంట్, దళితబంధు పథకంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పర్సంటేజ్‌లు తీసుకున్నందుకు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వేల కోట్లు అవినీతి చేసినందుకు ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ దశాబ్ది ఉత్సవాల పేరిట దాదాపు రూ. 5వందల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం దుర్మార్గమని పేర్కోన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం కేసిఆర్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు తగిన బుద్ధి ప్రజలే చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, డేగల రమేష్ నాయుడు, తాడూరి జనార్ధన్, గోరంట్ల సంజీవ, పిప్పర సతీష్, ఎండి రఫీ, శాంతికూమార్, రవి, వీరస్వామి తదితరులు పాల్గోన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

- ఉత్తమ్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే సైదిరెడ్డి
- మూడేండ్ల కాలంలో రూ. 3500కోట్ల అభివృద్ధి
- తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,జూన్9,మనంన్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అనసూర్య గడ్డిరెడ్డి పంక్షన్‌హాల్‌లో హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ సంక్షేమ సంబరాలు శుక్రవారం జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రగతి సంక్షేమ పథకాలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్‌లు, గురుకుల మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలపై సంబంధిత శాఖల అధికారులు నివేదిక ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... అభివృద్ధి సంక్షేమ పథకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నదని ఆడబిడ్డల పెళ్ళికి డబ్బులు ఇచ్చే ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్ర తప్ప ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, వ్యవసాయానికి ఉచితం 24గంటల విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్‌కిట్టు, విద్యాఉపాధి అవకాశాలు, మనఊరు-మనబస్తీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠ శాలలో మౌలిక వసతులు, పల్లె, బస్తీ దవఖాణాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నేను ఎమ్మెల్యేగా గెలిచి మూడేండ్ల పాలన కాలంలో 30సంవత్సరాల్లో జరగని అభివృద్ధి పనులు చేపడుతూ రూ. 3500కోట్ల రూపాయల పనులు చేశామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై విమర్శలు చేస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు పదవులు, అధికారమే తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం పట్టవన్నారు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, ముడావత్ పార్వతి కొండానాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## మాలిపురంలో బడిబాట




**తిరుమలగిరి జూన్ 09 మనం న్యూస్:** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల పరిధిలోని మాలిపురం గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలలకు పంపాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంతుళ్లు మాట్లాడుతూ.... సర్కార్ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే భోధన, మధ్యాహ్న భోజన వసతి ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, అంజయ్య, భాస్కర్, నరేష్, భాస్కర్‌రావు, అంగన్‌వాడి కార్యకర్త చంద్రకళ పాల్గోన్నారు.

## ఇరువర్గాల మధ్య తోపులాట



**పెన్ పహడ్ జూన్ 09 మనం న్యూస్:** మండల పరిధిలోని అనంతారం, పెన్ పహడ్, పోట్లపహడ్ గ్రామాలకు సంబంధించిన మొదటి, రెండో లిఫ్ట్ తాత్కాలిక చైర్మన్‌గా మలిగి జనార్ధన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో 4 నెలల క్రితం చైర్మన్‌గా ఉన్న చీటేపు నారాయణరెడ్డి సమయంలో లిఫ్ట్‌కు సంబంధించిన రైస్ మిల్లును వేలం పాటలో దక్కించుకున్నారు. అయితే వేలం పాట రైతుల సమక్షంలో కాకుండా రహస్యంగా నిర్వహించారని కొందరు వ్యక్తులు ఆరోపించారు. దీంతో మరోకసారి వేలం పాట రైతుల సమక్షంల నిర్వహించాలని, చైర్మన్‌గా జనార్ధన్‌రెడ్డి తొలగించి నూతన చైర్మన్ ఎన్నిక చేపట్టాలని, శుక్రవారం ఆరోపించే వ్యక్తులకు, మరో వర్గానికి మధ్య తోపులాట జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఇరు వర్గాలను అధుపులోకి తీసుకున్నారు. వివాదంలో ఉన్న రైస్ మిల్లుకు తాళాలు వేసి, అనంతరం రైతులంతా కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ లిఫ్ట్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని కొందరు రైతులు కోరారు.

## రాజ్యలక్ష్మి రెస్టారెంట్ పార్కింగ్ స్థలంపై విచారణ జరపాలి



**హుజూర్‌నగర్,జూన్9,మనంన్యూస్:** మున్సిపల్ పరిధిలోని ఇందిరా సెంటర్ సమీపంలో ఉన్న రాజ్యలక్ష్మి రెస్టారెంట్ వెనుక భాగంలో ఉన్న ఖాళీస్థలం మున్సిపాలిటీ రోడ్డు అని దానిపై విచారణ చేపట్టాలని టీడీపీ రాష్ట్ర నాయకులు సోమగాని నరేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పట్టణానికి చెందిన కల్వకొలను రామనాథం ప్రసాద్ అనే వ్యక్తి మున్సిపల్ దారి స్థలంను మూసివేసి రెస్టారెంట్ వినియోగంకు వాడుతున్నారన్న విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అట్టి స్థలాన్ని ప్రజల వినియోగార్థం తీసుకురావాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, ఐల వెంకన్నగౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంక్షేమానికి అందరూ కృషి చేయాలి: డీఎస్పీ నాగేశ్వర్ రావు

**చింతపల్లి జూన్ 9(మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో అందరూ ప్రయాణించి సంక్షేమానికికృషి చేయాలని డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. దేవరకొండ ఆర్టీసీ బస్సు డీపోలో శుక్రవారం విలేజ్ బస్ ఆఫీసర్‌అనే వినూత్న కార్యక్రమాన్ని డీపోమేనిజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ, మేనిజర్ మాట్లాడుతూ......గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రవాణ వ్యవస్థను మరింత పటిష్టం చేసి ఆర్టీసీ సేవలను విసృతం చేయడానికి అందరూ సహకరించాల న్నారు. విలేజ్ అధికారులందరూ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణకోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆర్టీసీ బస్సులు నడిపేందుకు వారు తగిన చర్యలుతీసుకోని



మేనిజర్ దృష్టికీ తీసుకరావడానికి కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా 21 మంది విలేజ్ ఆఫీసర్లను ఎంపిక చేసిన గుర్తించి వారికీ దుస్తులు అందజేశారు.

# పభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచి ఇస్లావత్ పద్మ పుల్‌సింగ్ నాయక్

**చింతపల్లి జూన్ 9(మనం న్యూస్):**
గ్రామీణ ప్రాంతా విద్యార్థులందరూ ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించి సద్వినియోగ చేసుకోవాలని సర్పంచి ఇస్లావత్ పద్మ పుల్ సింగ్ నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంరోటిగడ్డ తండాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలోపాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....విద్యార్థులంతాప్రభుత్వ పాఠశాల్లో ఉత్తమైన ఉపాధ్యాయులతో బోధన నేర్చుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభించే అవకాశంఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో లోనే సంక్షేమ పథకాలు

## -- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, జూన్ 9(మనం న్యూస్) :**
బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర ఆయిల్ షెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో 92 మంది కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల తల్లిదండ్రులు ఆడబిడ్డల పెళ్లి చేసేందుకు ఎన్నో కష్టాలు పడటం చూసిన సీఎం కేసీఆర్ ఆడబిడ్డ పెళ్లికి సాయం చేయాలన్న లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి పథకం తెచ్చి తొలుత రూ.51116 ఇవ్వగా పెరుగుతున్న ఖర్చులతో దశలవారీగా పెంచుతూ ప్రస్తుతం రూ. లక్షా 116 ఇస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, కేసీఆర్ లేకపోతే ఇప్పుడు ఇచ్చే పథకాలు ఉంటాయో లేదో ప్రజలు ఆలోచించాలన్నారు. సీఎం కేసీఆర్ కు మూడోసారి కూడా ప్రజలు అండగా అంటే పింఛన్లు రూ.3వేలకు, కళ్యాణలక్ష్మిని రూ.2 లక్షలకు పెంచే అవకాశం ఉంటుందన్నారు. యువ నాయకుడైన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉండడంతో నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా



ఉంటున్నారని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, తహసీల్దార్ షేక్ అహ్మద్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలంలో జోరుగా అన్నప్రాశన

**చింతపల్లి జూన్ 9(మనం న్యూస్):**
చింతపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2కిష్టారాయినిపల్లి 1, 2 నరసింహాపూరం అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన కార్యకమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణ, టీచర్లు రాములమ్మ, వనమాల, అలివేలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శం..! ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ టౌన్, జూన్ 09 (మనం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ,వితంతు,ఒంటరి మహిళల పెన్షన్ల నుంచి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,రైతుబంధు,రైతు బీమా,24 గంటల విద్యుత్ ఇతర సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచి దిక్సూచిలా మారిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో బాగంగా శుక్రవారం స్థానిక శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో సంక్షేమ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనకు అమలుకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.ఆయా స్కీంలను అందుకున్న లబ్ధి దారుల మద్దతు తో పాటు అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్న ప్రజల ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.తదనంతరం గృహలక్ష్మి,షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి,కులాంతర వివాహాల లబ్ధిదారులకు,బి సి కులవృత్తుల చెక్కులను అందజేశారు,మరియు రెండో విడత గొర్రెల పంపిణి పథకంలో భాగంగా లబ్ది పొందిన 24 కుటుంబాలకు గొర్రె పిల్లల పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో రైతు ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి,రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కుర్ర విష్ణు,డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,ఎంపీపీలు నూకల సరళ హనుమంత రెడ్డి,ధీరావత్ నందిని,కౌన్సిలర్లు కుర్ర చైతన్య,సాధినేని శ్రీనివాసరావు,బాసాని గిరి, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్,ఆర్డీవో చెన్నయ్య తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**సూర్యాపేట టౌన్ జూన్ 09 మనం న్యూస్:**
ప్రజల ఆరోగ్యం పట్ల మరింత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కోట చలం అన్నారు. శుక్రవారం జిల్లా పరిధిలోని సూపర్‌వైజర్లు, పల్లె దవాఖాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గ్రామాలలో సహజ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, తల్లి పిల్లల ఆరోగ్యంపట్ల మరింత శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా ఈనెల 14 తేదీన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఘనంగా కార్యక్రమాలను నిర్వహించాలని, నాలుగు నియోజకవర్గాలలో ప్రత్యేక అధికారులను నియమించి, అన్ని శాఖల సమన్వయంతో వైద్యారోగ్య దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా. సాహిత, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డా. కళ్యాణ చక్రవర్తి, మాత శిశు సంరక్షణ అధికారి డా. నాజియా, భాస్కర్, సైదులు, సాంబశివరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ వీరుడు కల్నల్ సంతోష్ బాబు త్యాగం చిరస్మరణీయం

## టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, జూన్ 09(మనం న్యూస్) :** దేశం కోసం కల్నల్ సంతోష్ బాబు చేసిన త్యాగాన్ని భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా కోదాడలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యుద్ధ వీరుడు సంతోష్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు.దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు కల్నల్ సంతోషబాబు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగని ప్రసాద్,ఆర్యవైశ్య నాయకులు గరినె శ్రీధర్,వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు భరత్ కుమార్,ఉప్పల నవీన్,యదా కిరణ్,భరత్ చంద్ర,బండారు శ్రీనివాసరావు,సాయి,వెంపటి ప్రసాద్,రంజిత్,పైడిమర్రి సతీష్,రామారావు,పోలిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

# లాయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంఎల్‌సి

**హాలియా, జూన్ 9(మనం న్యూస్) :** హాలియా మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు, అడ్వకేట్ అబ్దుల్ హాలీం జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. కేక్ కట్ చేసిన తధనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు అనుముల మండల ఎంపిపి గౌరవ సలహాదారులు ఆవుల పురుషోత్తం యాదవ్, తిరుమలగిరి సాగర్ ఆంగోతు ఎంపీపీ భగవాన్ నాయక్, మైనారిటీ జిల్లా నాయకులు అంజద్ ఖాన్, అబ్దుల్ సోహెల్ సాగర్, ఉద్యమకారులు గుంటక మధుసూదన్ రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు 51 పరీక్షా కేంద్రాలలో పరీక్ష రాయనున్న 16095 వేల మంది అభ్యర్థులు



**నల్గొండ, జూన్ 9 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యస్.పి అపూర్వ రావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మొత్తం జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలలో 16095 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వీరికి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తుగా ఒక అడిషనల్ యస్.పి, ముగ్గురు డియస్పిలు,25 మంది సిఐలు, 45 యస్.ఐ లు,170 మంది కానిస్టేబుల్ లు బందోబస్తు నిర్వహించనున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన నియమాలు, చూచనలు పాటిస్తూ పరీక్షకు సిద్ధం కావాలని కోరారు.పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు,సెల్ ఫోన్లు, వాచ్లు,క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు డిఎస్పీలు నరసింహా రెడ్డి, నాగేశ్వర రావు,వెంకటగిరి,రమేష్,సిఐలు,యస్. ఐలు పాల్గొన్నారు.

# సీఎల్పీ నేత పాదయాత్రలో పాల్గొన్న నర్సిరెడ్డి

**చింతపల్లి జూన్ 9(మనం న్యూస్):** సీఎల్పీ నేత మల్లు భటివిక్రమార్క చేపట్టిన పీపుల్స్‌మార్చ్‌పాదయాత్ర శుక్రవారం నల్గొండ జిల్లా చందంపేట మండలంలో జోరుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి చింతపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలోసంఘీభావం ప్రకటించి యాత్రలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిచెందారని, ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాలునాయక్ గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ ం, కోప్పోల్ ఆశక్ గౌడ్, రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.



## క్షతగాత్రులను పరామర్శించిన ప్రియదర్శిని మేడి



**చిట్యాల, జూన్ 9(మనం న్యూస్):** నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం శివారులో జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నకిరేకల్ లో మీటింగ్ ముగించుకొని చిట్యాల కు వచ్చే క్రమంలో బస్ ప్రమాదం కి గురికాగా అటు వైపు వెళ్తున్న బిఎస్పి ప్రచార వాహనంలో క్షతగాత్రులను కామినేని హాస్పిటల్ కి తరలించారు. చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి శుక్రవారం పరామర్శించారు. శుక్రవారం కామినేని హాస్పిటల్ కు వెళ్లి అక్కడ వైద్య బృందాన్ని ఎప్పటికప్పుడు క్షతగాత్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం వైద్యులను మంచి వైద్యం అందించాలని వారిని ఆమె కోరారు. పేద ప్రజల ప్రభుత్వానికి లెక్క లేదా అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆర్టీసీలో కొత్త వారిని రిక్రూమెంట్ చేసుకొని ఎంప్లాయిస్ మీద భారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కూమర్,కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ సూసైడ్



**మిర్యాలగూడ టౌన్, జూన్ 09 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని శివాజీ నగర్ 24వ వార్డు కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి(40) తన నివాసంలో శుక్రవారం ఉదయం ఉరి వేసుకొని బలవన్మరణం కు పాల్పడ్డారు. ఘటన కు సంబంధించి స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.శివాని హై స్కూల్ చైర్మన్ అయిన నాగలక్ష్మి పాఠశాల భవనం పై అంతస్తులో నివాసం ఉంటున్నారు.తన భర్త శ్యాంసుందర్ రెడ్డి తో కలిసి గురువారం రాత్రి వివాహ వేడుకలకు హాజరై తిరిగివచ్చారు.తన గదిలోకి వెళ్లి నిద్రించిన ఆమె శుక్రవారం ఉదయం బయటకు రాలేదు.శ్యాంసుందర్ రెడ్డి తన రోజువారి పనుల్లో భాగంగా బయటకు వెళ్లి శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చాడు.బెడ్ రూమ్ తలుపు వేసి ఉండడంతో ఎంతటికీ తలుపు రాలేదన్నారు. అనంతరం పోలీసులు, స్థానికుల సమక్షంలో తలుపు తెరిచి చూసే సరికి నాగలక్ష్మి ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంది.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ వెంకటగిరి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు కాగా నాగలక్ష్మి ఆత్మహత్యకు దంపతుల మధ్య కలహాలే కారణమని సమాచారం.

## నిరుపేదలకు ఆర్థిక సాయం



**త్రిపురారం, జూన్ 9 (మనం న్యూస్):** త్రిపురారం మండలం బుసి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు బుసి రెడ్డి పాండ ురంగారెడ్డి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం నాయకులు అనుముల అనంతరెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, జార్జి రవి, చిరంజీవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.